రాష్ట్ర మంత్రిగా రాజన్న సన్నిధికి పీవీ నరసింహారావును సత్కరిస్తున్న అప్పటి ఎమ్మెల్యే చొక్కారావు

రాజన్న ఆలయ ధర్మకర్తగా..

వేములవాడ, ఫిబ్రవరి 9: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 1956లో అప్పటి రాజన్న ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు రేగులపాటి అనంతరావురావుతోపాటు రాజన్న ఆలయ ట్రస్ట్ సభ్యుడిగా కొనసాగారు. 1967లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వేములవాడ రాజన్న దర్శనానికి రాగా, అప్పటి కరీంనగర్ ఎమ్మెల్యే చొక్కారావు రాజన్న ఆలయంలో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ ధర్మకర్తగా పని చేయడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలతో పీవీకి అనుబంధం ఉంది.

జేబుదొంగల చేతివాటం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 9: రాజన్న దర్శనం కోసం కుటుంబసభ్యులతో వచ్చిన ఓభక్తుడు జేబుదొంగల చేతివాటంతో డబ్బులు పోగొట్టుకోగా, కొద్ది నిమిషాల్లోనే ఎస్సీఎఫ్ పోలీసులు చాకచక్యంతో నిందితుడిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. భూపాలపల్లికి చెందిన సంతోష్ కుటుంబ సభ్యులతో శుక్రవారం రాజన్న దర్శనానికి వచ్చాడు. కరీంనగర్‌కు చెందిన ఓ జేబు దొంగ సంతోష్ జేబులోంచి రూ.5,500 కొట్టేశాడు. దీంతో బాధితుడు ఎస్సీఎఫ్ పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు చాకచక్యంగా దొంగను పట్టుకొని సంతోష్‌కు నగదు తిరిగి ఇచ్చారు.

18న సమస్యలపై సదస్సు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 9: ఈజీఎ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 18న జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నాగరాజు తెలిపారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం రాళ్లపేటలో ఉపాధిహామీ కార్మికులతో కలిసి ఈ నెల 18న సిరిసిల్లలోని లహరి బంకెట్‌హాలలో సమావేశం జరుగుతుందని వివరించారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ దేవయ్య, షేక్‌బాషా, కనకయ్య, భారతవ్వ, షేక్ ఇమామ్‌బీ, హైదర్‌బీ, సత్తార్‌బీ ఉన్నారు.

తాళం వేసిన ఇండ్లల్లో చోరీలు

కోనరావుపేట, ఫిబ్రవరి 9: మర్తనపేటలో తాళం వేసిన ఇండ్లలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనాల నర్సయ్య దంపతులు ఇంటికి తాళం వేసి గల్ఫ్ నుంచి ఇటీవలే సిరిసిల్లకు వచ్చిన కొడుకు రమేశ్‌ను కలిసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో గురువారం రాత్రి నర్సయ్య ఇంట్లో దుం డగులు చొరబడ్డారు. 4.5 తులాల బంగారు ఆభరణాలు, 20తులాల వెండి పట్టగొలుసులు, రూ.25 వేల నగదు ఎత్తుకెళ్లారు. అలాగే పక్కింటి కుమ్మరి రమేశ్ ఇంట్లో ఐదు గ్రాముల బంగారం, 9తులాల వెండి ఆభరణాలు, అదే ఇంట్లో అద్దెకు ఉండే అంగూరి సాగర్ వద్ద రూ.2వేలు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న డీఎస్పీ నాగేంద్రచారి, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఘటనా స్థలాలను పరిశీలించారు.

సకల వసతులు కల్పించాలి

రుద్రంగి, ఫిబ్రవరి 9: విద్యార్థులకు సకల వసతులు కల్పించాలని తహసీల్దార్ శ్రీలత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నారా.. రుచికరమైన భోజనం పెడుతున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రత్యేకాధికారి మంకు వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

వంతెనను పూర్తి చేయాలి

వీర్నపల్లి, ఫిబ్రవరి 9: వంతెన నిర్మాణాన్ని గడువులోగా పూర్తి చేయాలని పీఆర్ ఈఈ సూర్యప్రకాశ్ గుత్తేదారును అదేశించారు. అడవిపదిర వాగుపై రూ.2.27కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులు పూర్తి స్థాయి నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ ఎడ్ల సాగర్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, డీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్, తదితరులు ఉన్నారు.

అబాకస్ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని వాణీనికేతన్ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు కరెస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థినులు (తీగల అవంతిక, గుండెల్లి విష్ణుప్రియ, నాంపెల్లి రిత్విక, పెద్దోళ్ల సిరి) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. అలాగే ఆనరాశి శైలజ, గుంజి సూర్యఅభిలాష్, వజ్జపల్లి హాసిత్, మహ్మద్ సల్మాన్, ఆరూప్ ప్రతిభ చూపగా, బహుమతులు అందుకున్నారన్నారు.

TEACHERS WANTED
KRISHNAVENI TALENT SCHOOLS
VEMULAWADA
Applications are invited for the following positions
- Principals for (Pre-Primary, Primary and High School)
- Trained graduate teachers for All subjects: NUR to 10th
- PET/SUPERVISORS
- Interview date: 11-02-2024 (Sunday) 9.30 am to 1.30 pm
Contact No: 90598 19019 / 90590 92677

సిరిసిల్లలో పూజలు చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్



కోనరావుపేట: మామిడిపల్లిలోని రామాలయ ఆవరణలో మాట్లాడుతున్న కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

సిరిసిల్ల: మడేలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు

గంభీరావుపేట: ఆంజనేయ స్వామివారి సన్నిధిలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

మానేరుతీరం.. భక్తజనసంద్రం

- ఘనంగా పుష్య బహుళ అమావాస్య వేడుకలు
- కిక్కిరిసిన ఆలయాలు.. ప్రముఖుల పూజలు
- సిరిసిల్ల, మామిడిపల్లి, భీముని మల్లారెడ్డిపేటలో పోటెత్తిన భక్తజనం

పుష్య బహుళ అమావాస్య జాతరతో మానేరుతీరం భక్తజనసంద్రంగా మారింది. మానేరును ఆనుకొని ఉన్న సిరిసిల్ల పట్టణంలోని గంగాభవానీ, మడేలేశ్వర స్వామి, రామప్ప ఆలయాలతోపాటు కోనరావుపేట మండలం మామిడిపల్లిలోని శ్రీ సీతారామస్వామి, గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేటలోని హనుమాన్ ఆలయం, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లోని ఆలయాలకు శుక్రవారం ఉదయం నుంచే భక్తుల తాకిడి మొదలైంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఎటుచూసినా జనసందోహమే కనిపించింది.

– రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ) / కోనరావుపేట/ ఎల్లారెడ్డిపేట/సిరిసిల్ల టౌన్/ చందుర్తి/ముస్తాబాద్/ఇల్లంతకుంట

కోనరావుపేట: మామిడిపల్లి ఆలయం ఎదుట స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులు

జిల్లాలో పుష్య బహుళ అమావాస్య ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కోనరావుపేట మండలం మామిడిపల్లిలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేటలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సిరిసిల్లలోని గంగభవానీ, మడేలేశ్వరస్వామి, రామప్ప ఆలయాల్లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ జిల్లా అ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

రామప్ప ఆలయంలో అన్నదానం

సిరిసిల్ల పట్టణంలోని మొదటి బైపాస్‌రోడ్డులో గల రామప్ప ఆలయంతోపాటు అన్ని ఆలయాల్లో మధ్యాహ్నం 12.30గంటలకు స్వామివారి కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రామప్ప ఆలయంలో నాయీబ్రహ్మణ సంఘం నాయకులు భక్తులకు సేవలందించారు.

కల్యాణం.. కమనీయం..

సిరిసిల్లలోని మానేరు నదిలో గల గంగాభవానీ ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంగ పుత్రసంఘం ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు చేపట్టగా, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎస్సీ అఖిల్‌మహాజన్, డీఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే రజ క సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆరో వార్డులో మడలేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, నేతలు దార్ల సందీప్, గుండ్లపల్లి గౌతమ్, తాటి వెంకన్న, మారుపాక శ్రీనివాస్ హాజరై పూజలు చేశారు.

● ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేశవ పెరుమాళ్ల స్వామి ఆలయం, గొల్లపల్లిలోని గాలన్‌గుట్ట ఆంజనేయ స్వామి, వెంకటాపూర్‌లోని రా జేశునిగుట్ట ఆల యం, అక్కపల్లిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చే శారు. వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

● గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు మల్లారెడ్డిపేట లో పుష్య బహుళ అమావాస్య వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మల్లారెడ్డిపేటలో శ్రీ వీరాంజనేయస్వామి వా రిని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కాంగ్రెస్ నేత మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ విజయ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సముద్రలింగాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయాలు కిటకిటలాడాయి.

● చందుర్తి మండలం జోగాపూర్, మల్యాల గ్రామాల్లోని సీతారామచంద్రస్వామి జాతర ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జడ్పీటీసీ నాగం కుమార్ ప్ర త్యేక పూజలు చేయగా, అర్చకులు ఆయనను సన్మానించారు. వేడుకల్లో మాజీ సర్పంచులు నాగం రాజమల్లయ్య, మ్యాకల పరశురాములు, ఎంపీటీసీ గణేశ్, ఆలయ కమిటీ చైర్మన్ బిల్లా వెంకట్‌రాములు, నాయకులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ మండలం చీకోడులోని స్వయం వ్యక్త లక్ష్మీనరసింహ స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. ఎడ్లబండ్లు, ట్రాకర్లు ఆలయం చుట్టూ ఊరేగించారు. రామలక్ష్మణులపల్లెలోని గంగమ్మ ఆలయంలో పాక చందర్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు కేకే మహేందర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, బాల్‌రెడ్డి ఉన్నారు.

● ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లోని రామలింగేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

పులకించిన రాములగుట్ట

కోనరావుపేట మండలం మామిడిపల్లిలోని రాములగుట్ట భక్తులతో పులకించిపోయింది. పుష్య బహుళ అమావాస్య జాతర సందర్భంగా వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలకు సుమారు 50వేలకు పైగా భక్తులు కుటుంబ సమేతంగా ఎడ్లబండ్లు, వాహనాల్లో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. చెట్లకింద సహపంక్తి భోజనాలు చేసి, రోజంతా ఉత్సాహంగా గడిపారు. వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో వేకువజామునే స్వామివారిని పట్టువస్త్రాలతో అర్చకులు అలంకరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామివారి ప్రసాదం అందజేసి, కండువా కప్పి సన్మానించారు. అలాగే కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రాముడి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తామని తెలిపారు. సంపదను పెంచి.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ మాట్లాడుతూ, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాములోరిని వేడుకున్నట్లు చెప్పారు. జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం సంతోషకరమన్నారు. వేడుకల్లో తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీటీసీ మిర్యాల ప్రభాకర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, నర్సయ్య, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, చందుర్తి జడ్పీటీసీ నాగంకుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, డీపీఆర్వో మామిండ్ల దశరథం, ఎంపీటీసీలు స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ ఏఈవో బ్రహ్మంగారి శ్రీనివాస్, ఈఈ రాజేశ్, ఆలయ సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు, ఇన్‌చార్జి నరేందర్, ఏఈ రామకిషన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ కోల కమలాకర్ పాల్గొన్నారు. అలాగే నాగారంలోని కోదండరామస్వామి ఆలయం, ధర్మారంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో నిర్వహించిన వేడుకలకు కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ధర్మారంలో భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ మాజీ జట్పీటీసీ శ్రీకుమార్, గున్నాల లక్ష్మణ్, గంగుల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మామిడిపల్లి ఆలయం వద్ద విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

సిరిసిల్ల మానేరు తీరంలో భక్తుల సందడి

దీపం కిందపడి.. మంటలు చెలరేగి..

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 9: దేవుడి ఫొటో ముందు వెలిగించిన దీపం కిందపడి ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పంటుకోగా, సామగ్రి కాలిపోయిన ఘటన సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్‌లో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. విద్యానగర్‌కు చెందిన మామిడాల రమేశ్ కుటుంబ సభ్యులు శుక్రవారం దేవుడి చిత్రపటం వద్ద దీపారాధన చేసిన అనంతరం సొంత పనిపై ఇంటికి తాళంవేసి బయటికి వెళ్లారు. కొద్ది సేపటి తర్వాత ఇంట్లో నుంచి మంటలు రావడంతో స్థానికులు రమేశ్‌తోపాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. అప్పటికే మంటలు వ్యాపించి ఇంట్లోని సామగ్రి కాలిపోయాయి. దీపం కిందపడి, షార్ట్‌సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి సామగ్రి కాలిపోయినట్లు రమేశ్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

న్యాక్ బృందం పర్యటన

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 9: తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో మాక్ న్యాక్ బృందం శుక్రవారం పర్యటించింది. న్యాక్ అక్రిడేషన్‌కు కావాల్సిన అన్ని రిజిస్టర్లు, అన్ని డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలను బృందం సభ్యులు (ప్రొఫెసర్లు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ అయోధ్యరెడ్డి, డాక్టర్ రవికుమార్) తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు.

పంటల పరిశీలన

రుద్రంగి, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలో ఆయిల్‌పామ్, వరి పంట పొలాలను డీఏవో భాస్కర్, ఏవో దుర్గరాజ్ శుక్రవారం పరిశీలించారు. వరికి ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేయాలని సూచించారు. ఇక్కడ ఏఈవో జ్యోతి, ఆయిల్‌మ్ ఇన్‌చార్జి చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 9: తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం శుక్రవారం ఆయన బోరు వేయించారు. ఇక్కడ హెచ్ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

బైక్ అదుపుతప్పిన ఘటనలో మరొకరు మృతి

- నాలుగు రోజుల కింద వేములవాడలో ప్రమాదం
- అక్కడికక్కడే ఒకరు మృతి.. చికిత్స పొందుతూ మరో ఇద్దరు
- తల్లిదండ్రులకు తీరని శోకం

మహేశ్ (ఫైల్)

వావిలాల తేజ (ఫైల్)

ప్రమోద్ (ఫైల్)

వేములవాడ, ఫిబ్రవరి 9: నాలుగు రోజుల క్రితం వేములవాడలో బైక్ అదుపు తప్పిన ఘటనలో మరో యువకుడు చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఒకే బైక్‌పై ముగ్గురు యువకులు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీకి చెందిన వేల్పుల మోహన్, వేల్పుల ఎల్లయ్య కుటుంబాలు గత ఆదివారం ఫాజుల్ నగర్‌లోని కొండ పోచమ్మ అమ్మవారి వద్ద బోనాల పండుగ జరుపుకొన్నారు. వేడుకలను సమీప బంధువు జగిత్యాలకు చెందిన మహేశ్ (22)తో పాటు కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకొన్నారు. తిరుగు పయనంలో సాయంత్రం వేల్పుల మోహన్ కొడుకు తేజ, ఎల్లయ్య కొడుకు ప్రమోద్ (20), మహేశ్ ముగ్గురూ కలిసి ఒకే బైక్‌పై వేములవాడకు బయలుదేరారు. వేములవాడ పట్టణంలోని గురుకుల పాఠశాల సమీపంలోకి చేరుకోగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టగా, ముగ్గురి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. మహేశ్ అక్కడికక్కడే మృతిచెందగా, వేల్పుల తేజ కరీంనగర్ తీసుకెళ్లగా, అదే రోజు మృతి చెందారు. ఇక ప్రమోద్ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా, అతివేగం గా వాహనం నడుపడమే కారణం కాగా, చేతికందిన కొడుకులు మృతిచెందడంతో తల్లిదండ్రులకు తీరని శోకమే మిగిలింది.

నల్లిమట్టి తరలింపుపై విచారణ

బోయినపల్లి, ఫిబ్రవరి 9: స్తంభంపల్లిలో నిల్వచేసిన నల్ల మట్టిని అక్రమంగా తరలిస్తుండగా మైనింగ్ ఏడీ రఘుబాబు, రెవెన్యూ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. స్తంభంపల్లి నుంచి నల్ల మట్టిని కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, వారు విచారణ జరిపారు. భూమి లీజుకు ఇచ్చిన రైతులను కూడా విచారించారు. నల్ల మట్టి నిల్వ చేసినవారి వివరాలు తెలిపాలని, ఏమైనా అనుమతులుంటే సంబంధిత పత్రాలు తీసుకురావాలని రైతుకు సూచించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నట్లు తెలిపారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 9: రాజన్నపేట శివారులో ప్రగతి ప్రాంగణ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామ కార్యదర్శి గసికంటి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మోడల్ లేఅవుట్ సిద్ధం చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 9: వేములవాడ నియోజకవర్గంలోని తిప్పాపూర్, మారుపాకలో 32ఎకరాల్లో మోడల్ లేఅవుట్‌ను సిద్ధం చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో వేములవాడ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌తో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా గ్రామాల్లో 32ఎకరాల్లో మోడల్ లేఅవుట్‌లో పూర్తి స్థాయిలో రోడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ లేఅవుట్ కోసం భూమిని ఇస్తున్న వారికి అదే డెవలప్‌మెంట్ లేఅవుట్‌లో ఇవ్వాలని, దీనికోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో మధుసూదన్, కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేశ్ పాల్గొన్నారు.

సేవాభావం అభినందనీయం

గోపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి పంపిణీ కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 9: సేవాభావం అభినందనీయమని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కొనియాడారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన గంగమ్మ జాతరను పురస్కరించుకుని స్థానిక మానేరు వాగులో భక్తుల కోసం గోపా పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ తాగునీటి కేంద్రం ప్రారంభోత్సవానికి ఆయన హాజరై నిర్వాహకులను అభినందించారు. ఇక్కడ జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, డీఈవో రమేశ్‌బాబు, తదితరులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ, సభ్యులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 9: సిరిసిల్ల పట్టణంలోని చాకలి ఐలమ్మ చౌరస్తాలో ఏర్పా టు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిం దం కళ శుక్రవా రం ఆవిష్కరించా రు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ వెల్దండి దేవదాస్, రజక సంఘం పట్టణాధ్యక్షుడు దండు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఘనంగా దుబ్బ రాజేశ్వరస్వామి కల్యాణం

నాగయ్యపల్లిలో దుబ్బరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 9: వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లిలో శుక్రవారం శ్రీ దుబ్బరాజేశ్వర స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభంగా జరిగింది. ఉదయం స్వామివారి కల్యాణంతోపాటు రథోత్సవాన్ని నిర్వహించారు. అలాగే కొడుముంజ గ్రామంలోని రామప్ప ఆలయంలో స్వామివారి కల్యాణం జరిపించారు. నూకలమర్రిలోని లొంక వీరహనుమన్ జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

రాజన్న ఆలయాన్ని నిత్యం తెరిచిఉంచొద్దు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 9: వేములవాడ రాజన్న ఆలయాన్ని 24గంటలపాటు తెరిచ